
way2news
#IndiaReadsWay2News
3rd March
కెరీర్ సక్సెస్
భారతీయ విద్యార్థులు మెడిసిన్ చదవడానికి
ఉక్రెయిన్ ఎందుకు వెళ్తారు?
SWIPE LEFT



# ఉక్రెయిన్‌లో భారతీయులు

ఉక్రెయిన్ విద్య మరియు ఆరోగ్య మంత్రిత్వ శాఖ లెక్కల ప్రకారం 20,000 కంటే ఎక్కువ మంది భారతీయులు ఉక్రెయిన్‌లో ఉన్నారు. వారిలో దాదాపు 18,000 మంది విద్యార్థులు ఉన్నారు. ఉక్రెయిన్‌లో చదువుతున్న 76వేల మంది విదేశీ విద్యార్థుల్లో మనోళ్లు అతిపెద్ద గ్రూపుగా ఉన్నారు.

మెడికల్ విద్యకు ప్రాధాన్యత ఉన్నప్పటికీ కొంతమంది భారతీయ విద్యార్థులు ఉక్రెయిన్‌లో ఇంజినీరింగ్ కోర్సులు కూడా చేస్తున్నారు.



# అందుబాటులో మెడికల్ విద్య

భారతదేశంలో ప్రభుత్వ కాలేజీల్లో మెడికల్ సీట్లు పొందలేని విద్యార్థులు, ప్రైవేటు కాలేజీలు వసూలు చేసే భారీ ఫీజులను చెల్లించలేని వారు ఉక్రెయిన్‌లో మెడిసిన్ చదవడానికి ఇష్టపడతారు.

ఉక్రెయిన్‌లో మెడిసిన్ చదవడానికి ఆరేళ్లలో ఫీజు సగటున రూ.15-22 లక్షల వరకు అవుతుంది. అదే భారతదేశంలోని ప్రైవేట్ కాలేజీల్లో చదవాలంటే రూ.60లక్షల నుంచి రూ.1.1 కోట్లు అవుతాయి.




# NEET & ఉక్రెయిన్‌లో వైద్య విద్య

భారతదేశంలో మెడికల్ సీటు పొందడానికి NEET పరీక్షను అధిక మార్కులతో క్వాలిఫై కావాల్సి ఉంటుంది. అలా పరీక్షను క్లియర్ చేస్తేనే ప్రభుత్వ లేదా ప్రైవేట్ కాలేజీల్లో మెడికల్ సీట్లు పొందుతారు.

ఉక్రెయిన్‌లో MBBS కోర్సుల్లో ప్రవేశాలు పొందడానికి విద్యార్థులు NEET క్వాలిఫై అయితే చాలు. అధిక మార్కులు రావాల్సిన అవసరం లేదు.

భారతదేశంలో అందుబాటులో ఉన్న మెడికల్ సీట్ల కంటే NEET పరీక్షకు హాజరయ్యే విద్యార్థుల సంఖ్య చాలా ఎక్కువ.



# ప్రపంచ ఆమోదం

ఉక్రెయిన్‌లో సంపాదించిన డిగ్రీ సర్టిఫికెట్‌కు ప్రపంచ వ్యాప్తంగా ఆమోదం ఉంటుంది. ప్రపంచ ఆరోగ్య సంస్థ, నేషనల్ మెడికల్ కమిషన్, యూరోపియన్ కౌన్సిల్ సహా పలు సంస్థలు ఈ డిగ్రీని గుర్తిస్తాయి.

ఉక్రెయిన్‌లోని ప్రతి మెడికల్ యూనివర్సిటీకి MCI, WHO, UNESCO గుర్తింపు ఉన్నాయి. మెడిసిన్ రంగంలో అత్యధిక గ్రాడ్యుయేట్, పోస్ట్ గ్రాడ్యుయేట్ స్పెషలైజేషన్లు కల్గిన ఉక్రెయిన్ యూరప్‌లో నాలుగో స్థానంలో ఉంది.




## శాశ్వత పౌరసత్వం లభించే అవకాశం

మెడిసిన్ చదివే విద్యార్థులు.. చదువు పూర్తైన తర్వాత యూరప్‌లో శాశ్వత నివాసం, స్థిర నివాసం కోసం కూడా చూస్తారు.

ఇతర దేశాలతో పోలిస్తే ఉక్రెయిన్‌లో వసతి సౌకర్యం, ఆహారం, ఇతర సౌకర్యాలు సహా మొత్తం జీవన వ్యయం చాలా తక్కువలో పూర్తవుతుంది.



## భారతదేశంలో ప్రాక్టీస్ చేయడానికి లైసెన్స్

విద్యార్థులు విదేశీ MBBS డిగ్రీలతో భారతదేశానికి తిరిగివచ్చినప్పుడు.. వారు ప్రాక్టీస్ చేయడానికి నేషనల్ బోర్డ్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ నిర్వహించే ఫారిన్ మెడికల్ గ్రాడ్యుయేట్ ఎగ్జామ్(FMGE) రాయాల్సి ఉంటుంది.



## విద్య నాణ్యత, ఎంట్రన్స్ పరీక్ష & బోధన

ఉక్రెయిన్‌లో విద్యార్థులకు అంతర్జాతీయ నాణ్యతతో కూడిన బోధన లభిస్తుంది. వారికి అవసరమైన అన్ని సౌకర్యాలు, ప్రాక్టికల్ అవగాహన కల్పిస్తారు. వీటితో పాటు ఆ మెడిసిన్ డిగ్రీకి అంతర్జాతీయంగా గుర్తింపు లభిస్తుంది.

ఉక్రెయిన్‌లోని మెడికల్ యూనివర్సిటీల్లో అడ్మిషన్ పొందేందుకు ఎలాంటి ఎంట్రన్స్ పరీక్షలు ఉండవు. ఇంగ్లీష్‌లోనే బోధన ఉంటుంది. అందువలన కొత్తగా విదేశీ భాషను నేర్చుకోవాల్సిన అవసరం లేదు.

## మెడిసిన్ చదివేందుకు భారతీయులు ఎంపిక చేసుకునే దేశాలు

### విదేశాల్లో చదువుకుంటున్న భారతీయులు

| | |
|---|---|
| ఉక్రెయిన్ | 18,000 |
| రష్యా | 16,500 |
| USA | 2,11,930 |
| UAE | 2,19,000 |
| కెనడా | 2,15,720 |
| ఆస్ట్రేలియా | 92,383 |

way2news
#IndiaReadsWay2News

# Liked our content

Share it with your loved ones

5,00,00,000

చేరుకోవడానికి ఇతర తెలుగు వార్తాపత్రికల కంటే పెద్దది

Download now

Download on the App Store

Download on Google play